# మార్కు రచన

## క్రీస్తు, సేవకుడు

సువార్త రచనల్లో, రెండవదైన మార్కు రచన అరుదుగా చదువుతారు, అరుదుగా ప్రశంసిస్తారు. ఆ సంగతి ఎలా ఉన్నా ఇది క్రీస్తు జీవితాన్ని గురించి శక్తివంతమైన వివరణనిస్తుంది.

## మార్కు రచనకు పరిచయం

**లేఖకుడు**

మార్కు రచనలో లేఖకుని పేరు పేర్కొనలేదు. అయితే (దైవ ప్రేరేపితము కాని) ప్రాచీన పరంపర ఈ రచనను మార్కుకు ఆరోపించింది. సంఘ చరిత్రకారుడైన ఇసూబియస్ (క్రీ.శ. 260-340) ఈ రచన మార్కుదేనని చెప్పిన పేపియస్‌ను కోట్ చేశాడు (క్రీ.శ. 60-150). ఈ రచన మార్కే వ్రాసినట్టు అలెగ్జాండ్రియావాడైన క్లెమెంతును, ఆరిజిన్‌ను నమ్మినట్టు (క్రీ.శ. 185-254) ఇసూబియస్ సూచించాడు.[1] తన రచనలలో ఐరేనియస్ (క్రీ.శ. 140-195) ఈ పరంపరను బలపరచాడు.[2]

మార్కుకుగల హెబ్రీ పేరు యోహాను ("యెహోవా కృపగలవాడైయున్నాడు"), అయితే మనము అతనిని రోమా పేరైన, మార్కస్ ("యుద్ధ ప్రియమైన")గానే ఎక్కువగా ఎరుగుదుము. అతడు యెరూషలేములో అతని తల్లి యింటనే నివసించి ఉండవచ్చు (అపొ. 12:12). ప్రభువు జీవితంలో యెరూషలేమునందు జరిగిన కొన్ని సంఘటనలకు అతడు ప్రత్యక్ష సాక్షియై ఉండవచ్చు. మార్కు 14:51, 52ల్లో మార్కు తనను తానే సూచించుకొంటున్నట్టు అనేకమంది రచయితలు నమ్ముతారు. పేతురు సువార్త ప్రకటనవలన మార్కు మార్పు చెందినట్టు తెలియవస్తుంది (1 పేతురు 5:13). తరువాత, అతని తల్లి గృహమే క్రైస్తవుల కూడిక స్థలమైయున్నట్టుంది (అపొ. 12:12).[3]

మార్కు బర్నబాకు మేనల్లుడన్నట్టు కొలస్సీ. 4:10 సూచిస్తుంది. ఇంకను యువకుడై ఉండగా, పౌలు బర్నబాతో బయలుదేరిన సువార్త ప్రయాణంలో మార్కు అను మారు పేరుగల యోహాను వారితో వెళ్లాడు, కాని మధ్యలోనే అతడు వారిని విడిచి వెళ్లిపోయాడు (అపొ. 12:25; 13:5, 13), అది పౌలుకు బహు వేదన కలిగించినట్టుంది. మార్కునందు అణగి దాగియున్న శక్తిని బర్నబా గుర్తించినవాడై, అతనిని తనతో వెంటబెట్టుకొని కుప్రకు వెళ్లాడు (అపొ. 15:39). తరువాత, సువార్త వ్యాపకంలో మార్కు పేతురుతో పని చేసినట్టున్నాడు (1 పేతురు 5:13). చివరిగా, మార్కు పౌలుతో పని చేశాడు.

ప్రయోజనకరమైనవాడై ఉన్నట్టు అపొస్తలుడైన పౌలు అతనిని గుర్తించాడు (కొలస్సీ. 4:10, 11; ఫిలేమోను 24; 2 తిమోతి 4:11).

ప్రభువుకంటెను, అపొస్తలులలో ఎక్కువమంది కంటెను[4] మార్కు పది సంవత్సరాలు చిన్నవాడైయుండినట్టు అంచనా వేయబడింది. తిమోతి, తీతులతో జత చేసి అతనిని అపొస్తలుల కాలపు "జూనియర్ సువార్తికుడిగా" భావించవచ్చు. ఐగుప్తునందు అలెగ్జాంద్రియాలోని సంఘాన్ని అతడు స్థాపించినట్టు దైవ ప్రేరేపితము కాని పరంపర అంటుంది.

పౌలుతోపాటు, దైవ ప్రేరేపితులైన అనేకమంది వద్ద నేర్చుకునే అవకాశం మార్కుకు ఉండింది. ఏదియెలాగున్నా, పేతురుతో అతనికున్న సంబంధాన్ని (దైవ ప్రేరేపితము కాని) ప్రాచీన పారంపర్యం ప్రత్యేకంగా నొక్కి చెప్తుతుంది. మార్కు రచనను మార్కు అను పేరుగల యోహానుకు అదే మూలం ఆరోపిస్తూ, అతని వివరణ పేతురునుండి వచ్చిందని చెప్తుతోంది. మార్కు "పేతురుకు తర్జుమాదారుడై" యుండినట్టు పేపియస్ సూచించాడు. ఉదాహరణకు, అతడు యిలా చెప్పాడు:

> … అతడు ఏమి వ్రాసినా బహు నిక్కచ్చిగా వ్రాశాడు, కాని పలుకబడిన క్రమంలోనో లేక మన ప్రభువు జరిగించిన క్రమంలోనో మాత్రం కాదు, ఎందుకంటే అతడు ప్రభువు వద్ద విన్నవాడో లేక ఆయనను వెంబడించినవాడో కాదు. కాని … అతడు పేతురుతో కూడ ఉన్నాడు, అవసరమైన ఉపదేశాన్ని అతడిచ్చాడు. అయితే మన ప్రభువు యొక్క ప్రసంగాల చరిత్రను యివ్వలేదు; అందును బట్టి తాను దాఖలు చేసిన విధంగా తన రచనలో మార్కు దేనిలోను దోషం చేయలేదు. ఎందుకంటే తాను విన్నదేదీ తప్పిపోకుండునట్టును, లేదా ఈ వర్ణనల్లో ఏదీ అబద్ధంగా చెప్పకుండునట్లును – ఈ ఒక్క విషయానికి అతడు బహుగా శ్రద్ధ చూపాడు.[5]

నోటి మాటతో పేతురు ఏ సిద్ధాంతాన్ని తెలియజేశాడో ఆ రికార్డును వ్రాసియుంచమని మార్కును పేతురు శ్రోతలు కోరినట్టు అలెగ్జాంద్రియావాడైన క్లెమెంతు చెప్పాడు; మరియు సంఘములలో చదువబడేలా పేతురు అనుమతించిన రికార్డు వారు కావాలని కోరినట్టు క్లెమెంతు అన్నాడు.[6] "పేతురు, పౌలుల మరణానంతరం, పేతురుచే ప్రసంగించబడిన సంగతులు రచనలో మార్కు మనకు అందించాడు" అని ఐరేనియస్ వ్రాశాడు.[7]

ఈ ప్రాచీన పారంపర్యాన్ని అనేక వాస్తవాలు స్థిరపరచుతున్నట్టు కన్పిస్తున్నాయి: అపొ. 10:36–42లో పేతురు ప్రసంగం మార్కు రచనకు సంక్షిప్త వర్ణనగా పని చేస్తుంది. పేతురును ప్రస్తావించే మార్కు 16:7లోని మాటలు మార్కు సువార్తలో మాత్రమే దాఖలు చేయబడ్డాయి. ప్రత్యక్ష సాక్షి యొక్క నోటి సాక్ష్యమన్నట్టు రచనా శైలి నడుస్తుంది. ("ఉపన్యాసకుని నాజూకులేని గ్రీకు"తో కూడినదిగా కొందరు రచయితలు మార్కు సువార్తను వర్ణిస్తారు.)

### రచనా ఉద్దేశం

రోమీయ శ్రోతలకు మార్కు వ్రాయబడినట్టు అనేకులు నమ్ముతారు.[8] అట్టి శ్రోతలకు ఆసక్తి కలిగించని సంగతులను అతడు తొలిగించాడు – వంశావళితో సహా. పాత

నిబంధన ప్రవచనాలను గూర్చి అతడు ఎక్కువగా చెప్పలేదు. క్రీస్తు జీవితానికి యూదా మత సంబంధమైన పూర్వ చరిత్రకు అతడు ఎక్కువ సంబంధాన్ని పెట్టలేదు. యూదా మత సంబంధమైన పదాలను లేక ఆచారాలను అతడు పరిచయం చేసినప్పుడు, సాధారణంగా అతడు వాటిని వివరించాడు. ఇతర సువార్త రచయితలు గ్రీకు పదాలు ఉపయోగించిన చోట్ల మార్కు లాటిన్ పద ప్రయోగాలు చేశాడు. (*modius* "గంపలకు" [మార్కు 4:21], *census* "పన్ను" [12:14], *speculators*కు "బంట్రౌతు" [6:27], *centurio* "శతాధిపతికి" [15:39, 44, 45]). రూపును ప్రస్తావించే సువార్త లేఖకుడు అతడు ఒక్కడే (15:21), అతడు రోములోని క్రైస్తవుడైన రూపునకు ఎరుకైనవాడు (రోమా 16:13). "సువార్త వినని వాస్తవమైన రోమా మనస్తత్వానికి మార్కు [రచన] ఉద్దేశింపబడినట్టు మెర్రిల్ టెన్నీ తీర్మానానికి వచ్చాడు."[9]

ఆలాటి శ్రోతలకు విన్నవించుకొనడానికి, కార్యకారియగు మనుష్యునిగా మార్కు ప్రభువును ప్రదర్శించాడు. రచన కుదించబడిన చిన్న పుస్తకమైయుంది, నాల్గింటిలోను బాగా చిన్నది. ఉపదేశం తక్కువగా దాఖలు చేయబడింది. నాలుగే నాలుగు వివరింపబడిన ఉపమానాలు ఉన్నాయి. విస్తరించి మాటలాడిన ప్రసంగాలు ఏవీ లేవు. ప్రభువు యొక్క అద్భుతాలను మార్కు నొక్కి పలికాడు. మానవ అవసరాలను అవి తీర్చాయి. దాని సైజును బట్టి ఆలోచించితే, మిగిలిన సువార్త రచనలకంటెను యిందులో ఎక్కువ స్థలం అద్భుతాలకు యివ్వబడింది.

మార్కు సువార్త (కార్యాచరణతో) కదులుతూ ఉంటుంది. పదహారు అధ్యాయాలలో పదమూడు "మరియు" అనే పదంతో ఆరంభమౌతాయి. లేఖకుని ప్రియమైన గ్రీకు పదం *euthus* (లేక *eutheos*), "వెంటనే," "త్వరగా," "నేరుగా" అని అది తర్జుమా చేయబడింది. మార్కు ఈ పదాన్ని 42 సార్లు వినియోగించాడు. తన పనిని నెరవేర్చుకునే దిశగా వేగం పెంచుతూ ముందుకు సాగే వ్యక్తిగా ప్రభువు యిందు చిత్రించబడ్డాడు.

మార్కు 10:45, ఈ పుస్తకానికి కీలక భాగమైయుంది: "మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును, అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము ఇచ్చుటకును వచ్చెననెను." "పరిచారము చేయించుకొనుటకు," మరియు "పరిచారము చేయుటకు" అనే మాటలపై ప్రత్యేకమైన దృష్టిని నిలుపుము. మత్తయి సువార్తలో ప్రభువైన యేసు రాజుగా చిత్రించబడ్డాడు; కాని మార్కు రచనలోనైతే ఆయన సేవకుడైనట్టు చూపించబడ్డాడు. యేసుకు దైవికమైన ఏ బిరుదును ఉపయోగించలేదు. మరియు అధికారమును గూర్చియు నొక్కి పలుకలేదు.[10] యేసు పరిచర్య చేశాడు.[11]

దైవ ప్రేరేపితమగు ఈ రచనలోని అంతిమ ఉద్దేశం తక్కిన సువార్త రచనల వంటిదేననుకో: యేసు దేవుని కుమారుడు, మానవ రక్షకుడనేదే. రచన ఈ మాటలతో ఆరంభమౌతుంది: "దేవుని కుమారుడైన యేసు క్రీస్తు సువార్త ప్రారంభము" (మార్కు 1:1). నాల్గు రచనలలోను "సువార్త" అనే పదం పన్నెండు సార్లు ఉపయోగింపబడితే, వాటిలో ఎనిమిది సార్లు మార్కు రచనలోనే కన్పిస్తుంది. తాను అనుసరించిన విధానంలోనే మార్కు తక్కిన రచనలకు భిన్నంగా కన్పిస్తాడు: యేసు చిత్రాన్ని సంక్షిప్తంగా అతడే

పలుకునట్లుగా చిత్రించాడు మరియు ఆ చిత్రం తనకు తానే పలుకునట్లు చేశాడు (లేక పలుకనిచ్చాడు).

### రచనకున్న ప్రత్యేక లక్షణాలు

ఈ రచనకున్న ప్రత్యేక లక్షణాలు ఎక్కువగా దీని మూలానికీ (పేతురు), దాని ఉద్దేశ్యానికీ (యేసును సేవకునిగా వివరించడం) సంబంధించి ఉంటాయి.

ముందుగా గమనించినట్టే, మార్కు కార్యసిద్దిని కలిగిన రచన.

పైగా, మార్కు ఉద్వేగంతో కూడిన సువార్త రచన. యేసు శ్రోతల ఉద్వేగాలను, ప్రతిచర్యలను దాఖలు చేసిన రచనయై ఉంది: “అందరూ విస్మయమొంది ...” (1:27); వారు విమర్శనా బుద్ధితో ఉన్నారు (2:7); వారు “భయపడ్డారు” (4:41); వారు కలవర పడ్డారు (6:14); వారు “అపరిమితముగా ఆశ్చర్యపడిరి” (7:37); వారు వ్యతిరేకులై యుండిరి (14:1). ఈలాటి ఇరవై మూడు ప్రతిచర్యలు ఈ రచనలో దాఖలయ్యారు. ప్రభువైన యేసు ఉద్వేగాలను సయితం ఈ రచన రికార్డు చేస్తుంది. ఆయన “కనికర పడ్డాడు” (1:41; 6:34; 8:2); ఆయన కోపముతో కలయజూచాడు (3:5); ఆయన “మండిపడ్డాడు” 10:14); ఆయన నిట్టూర్పు విడిచాడు (7:34; 8:12); ఆయన “విభ్రాంతినొంది చింతాక్రాంతుడయ్యాడు” (14:33, 34).

మార్కు అక్కరను కనుపరచు సువార్తయై ఉంది. ప్రజలందరి సంతోషము, ఆకలి, కష్టాలు, ఆరోగ్యం, వేషధారణ అనేవాటితో ప్రభువు అక్కరగలవాడైయున్నాడు.

దానికి తోడు, మార్కు పరిచర్యను కనుపరచు సువార్త. ప్రభువైన యేసు పరదేశులను ఆదరించాడు, మూగవారిని విడిపించాడు, ఆకలిగొన్నవారికి భోజనం పెట్టాడు. తీవ్రవాదులను ఖండించాడు.

తక్కిన రచనలవలెనే, మార్కు సిలువ సువార్త. క్రీస్తు యొక్క అత్యుత్తమమైన సేవ సిలువపై ఆయన మరణమే. మార్కు రచనలలో నలభై శాతం, ప్రభువు యెరూషలేమునకు తుది ప్రయాణం దానివెంట జరిగిన కార్యకలాపాలకు సంబంధించిందిగా నడిచింది. ఈ సంభవాలకు ఎక్కువ చోటును ఉపయోగించిన యోహాను తరువాత మార్కు రెండవ స్థానంలో నిలిచింది.

చివరిగా, మార్కు విశదమైన సువార్త. ప్రభువైన యేసు వ్యక్తిగతమైన సంజ్ఞలను సహా ఈ రచన రిపోర్టు యిచ్చింది. శైలి సరిక్రొత్తగాను, కదిలించేదిగాను ఉంది. “వీధి ప్రసంగీకుని శైలిలో” ఉందని కొందరు దీన్ని పిలిచారు.

### రచనా కాలం

మొదటి శతాబ్దంలోని రెండవ భాగం పూర్వార్థంలో మార్కు రచన జరిగింది. మార్కు రచన అలెక్సంద్రును, రూపును ప్రస్తావించుతుంది (15:21). తన పాఠకులకు వీరు ఎరుకైనవారైనందున అది జరిగియుండవచ్చు. సిలువవేసిన తరానికి ఈ పుస్తకం చెందుతుంది. ఈ పుస్తకానికి, పేతురుకుగల సంబంధం ఎలాటిదై ఉండవచ్చో నేను ముందుగా సూచించాను. అది ప్రజల మధ్య ప్రచారం కాక ముందు మార్కు వివరణను

పేతురు తనికీ చేసినట్టు అనేకమంది ప్రాచీన రచయితలు తెలిపారు. క్రీ.శ. 65, 68 మధ్య కాలంలో పేతురు మరణించినట్టు నమ్మబడుతుంది.[12]

మత్తయి, లూకాలు, మార్కునుండి కాపీ కొట్టినట్టు నేడు అనేకులు నమ్ముతారు. కాని (దైవ ప్రేరేపితం కాని) పారంపర్యం మత్తయి రచనను ముందు వరుసలో ఉంచుతుంది. ఈ విషయంలో టెన్నీ వ్యాఖ్యానించాడు:

> పరిశుద్ధాత్మ ప్రేరేపించినట్టు వ్యత్యాసమైయున్న ఈ మూడు సువార్త రచనలు ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన అపొస్తలుల సందేశమైయున్నట్టయితే (అవును. అవి అవే), అపొస్తలులును వారితో కూడ ప్రకటించినవారు ఉమ్మడి విషయంనుండి తీసికొన్నవారైతే, అవన్నీ ఒకే కాలంలో తయారయ్యాయని అనడానికి ఎక్కువ అవకాశముంది.[13]

మార్కు వ్రాయబడడానికి ఊహించి యిచ్చిన తేదీలు ఈ క్రింద యివ్వబడ్డాయి: క్రీ.శ. 50–60; 58–65, మరియు 60–70. ఈ రచన క్రీ.శ. 70కి ముందుగానే వ్రాయబడిందని అనడం మంచిది.

## రచనలోని విభజనలు

మార్కు రచనను గిరగీసి తెలుపడం సాధ్యం కాదు. మార్కు ఏ తియాలజీ క్రమాన్ని అనుసరించలేదు. ఆయన ఇచ్చిన వివరమంతా ఏకమొత్తమైన ప్రభావాన్ని చూపుతుంది.

రచనను సంగ్రహంగా చెప్పడానికి ఆయా విధానాలు చూపబడ్డాయి. తన విభజనలకు మార్కు 10:45నందలి కీలక ఆలోచనను జాన్ ఫిలిప్స్ ఉపయోగించాడు: (1) సేవకుడు తన జీవితాన్ని సేవకు అర్పించాడు (1–10 అధ్యాయాలు); (2) సేవకుడు తన జీవితాన్ని బలిగా అర్పించుకున్నాడు (11–16 అధ్యాయాలు).[14] "సేవకుడు" అనే పదాన్ని ఉపయోగించి హెన్రీ ఎట్టా మీర్స్ ఈ భావాన్ని ఏడు భాగాలుగా విస్తరించాడు: (1) సేవకుని రాక మరియు పరీక్ష (అధ్యాయం 1); (2) సేవకుడు పని చేయడం (అధ్యాయాలు 2, 3); మొదలగునవి.[15] ప్రభువైన యేసు పని చేసిన రెండు ప్రధాన పరిధులుగా కొందరు ఈ రచనను ఉపయోగిస్తారు: గలిలయ, యూదయ. టెన్నీ చేసిన ఏడు భాగాల విభజనతో ప్రభువు పని చేసిన క్రమాన్ని వివరంగా విడగొట్టాడు.[16]

ఈ క్రింద సంక్షిప్త వర్ణనలో యివి, యింకా యితర భాగాలను కలిపి ఉపయోగిస్తాం. ఏదియెలాగున్నా, మార్కు రచన పూర్ణంగా ఆలోచింపవలసి ఉంటుందని గుర్తుంచుకో.

---

సూచనలు

[1]Eusebius *Ecclesiastical History* 3.39; 2.15; 6.25. "సంఘ పితరులనబడేవారిలో" పేపియస్ ఒకడు. అపొస్తలుల కాలానికి సంబంధించి అతని రచనలు ముఖ్యమైన అంతర్దృష్టిని వాక్సంప్రదాయాన్ని, కల్పనా కథలను కలిగియున్నాయి. తరువాత చరిత్రకారులైన ఇసూబియస్ మరియు ఐరేనియస్‌లో మాత్రమే ముక్కలుగా అతని రచనలు కన్పిస్తాయి. సంఘ అభివృద్ధిని వర్ణించిన తొలి చరిత్రకారుడు ఇసూబియస్. అలెగ్జాండియావాడైన క్లెమెంతు, గ్రీకు వేదాంత

శాస్త్ర పండితుడు, "సంఘ పెద్దలలో" ఒకడని అంటారు. [2]Irenaeus *Against Heresies* 3.1.1. స్మర్నలోని "అధ్యక్షుడైయుండిన" పాలికార్పు యొక్క విద్యార్థి ఈ ఐరేనియస్. రెండవ శతాబ్దంలో బహు ప్రముఖమైన తత్వ శాస్త్రవేత్త ఈ ఐరేనియస్సే అని చెప్తారు. [3]అతని గృహమే ప్రభువు రాత్రి భోజనానికిని, (మార్కు 14:12–17); మరియు/లేక ప్రభువు వాగ్దానం చేసినట్టు అపొస్తలులు పరిశుద్ధాత్మ కొరకు కనిపెట్టింది అదే చోటైయుండవచ్చు (అపొ. 1:4–8, 12). [4]మార్కు 14:51, 52 "మార్కు" అను మారుపేరుగల యోహానును సూచించినట్టయితే, అపొస్తలులకంటె అతడు చిన్నవాడైన సంగతి యిది తెలుపుతుంది. [5]Eusebius *Ecclesiastical History* 2.16. [6]Ibid., 3.39. [7]Irenaeus *Against Heresies* 3.1.1. [8]ఈ సంచికలో, "నాలుగు సువార్త రచనలు" అనే పాఠం చూడు. [9]Merrill C. Tenny, *New Testament Survey* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1961), 157. [10]మత్తయి 28:18–20తో మార్కు 16:15–16ను పోల్చి చూడు.

[11]మొదట్లో సేవకుడిగా ఉండడంలో తప్పిపోయిన మార్కే, ప్రభువైన యేసును పరిపూర్ణుడైన సేవకునిగా చిత్రించడం గమనార్హం. [12]Some early writers put the writing of the Book of Mark after the death of Peter, but this may refer to the "publication" of the book (making copies and circulating them). [13]Tenney, 157. [14]John Phillips, *Exploring the Scriptures* (London: Victory Press, 1965), 200. [15]Henrietta C. Mears, *What the Bible Is All About* (Glendale, Calif.: Gospel Light Publications, 1966), 390. [16]Tenney, 159-60.

## మార్కు రచన యొక్క సంక్షిప్త వర్ణన

**I.** పరిచర్య చేయడానికి సేవకుడు సిద్ధపడ్డాడు (1:1-13).
- A. బిరుదు, ఉద్దేశం (1:1).
- B. యోహానుచే మార్గాన్ని సిద్ధం చేసాడు (1:2-8).
- C. యేసు బాప్తిస్మంతో సంసిద్ధుడయ్యాడు (1:9-11).
- D. యేసు తన శోధనలతో సంసిద్ధుడయ్యాడు (1:12-13).
- E. మొత్తంగా ఇందులో, యేసు తన యోగ్యతలను పొందాడు.
  1. ఆయనకు యోహాను ఆమోద ముద్రను వేసాడు.
  2. పరిశుద్ధాత్మ వలన అభిషికితుడయ్యాడు.
  3. అపవాదిచే పరీక్షితుడయ్యాడు.

**II.** పరిచర్యకు సేవకుని సమర్పణ (1:14-8:30).
- A. పరిచర్య ప్రారంభం (1:14-2:12).
  1. ప్రాథమికంగా ఈ కాలం గలిలయలోనే - యోహాను చనిపోయిన తరువాత ప్రభువైన యేసు అక్కడికి వెళ్లాడు (1:14, 15).
  2. నలుగురు జాలరులను యేసు పిలుచుట (1:16-20).
  3. కపెర్నహోములో ఒక గొప్ప దినం (1:21-34) (అనేకులు స్వస్థపరచబడ్డారు).
  4. గలిలయ పర్యటన, కుష్ఠరోగిని శుద్ధీకరించడంతో పాటు (1:35-45).
  5. కపెర్నహోములో మరో గొప్ప దినం - పై కప్పునుండి దించబడిన రోగిని బాగుచేయడంతో పాటు (2:1-12). పాపములు క్షమించు క్రీస్తు ప్రభావం వల్ల స్వాస్థ్యుల సంఖ్య పతాక స్థాయికి చేరుతుంది.
- B. విమర్శ ఆరంభమౌతుంది (2:13-3:35).
  1. సముద్ర తీరాన బోధించడం (2:13).
  2. లేవీని పిలిచి, పాపులతో భోజనం చేయడం (విమర్శ) (2:14-17).
  3. ఉపన్యాసాన్ని గూర్చిన విమర్శ (2:18-22).
  4. సబ్బాతును గూర్చిన విమర్శ (2:23-3:5).
  5. పరిసయ్యులు హేరోదీయులచే కుట్ర (3:6).
  6. యేసు పరిచర్య భిన్నమైనది. 12 మందిని ఎన్నుకుని, తనకుతానే పనిలో మునిగిపోవడం. అతనికి మతి పోయిందని అతని స్నేహితులు తలచారు (3:7-21).
  7. బయెల్జెబూల శక్తిచే దయ్యాలు వెళ్లగొట్టబడుతున్నట్టు విమర్శ; పరిశుద్ధాత్మకు విరోధంగా పాపం చేయడాన్ని గూర్చిన బోధ (3:22-30).

8. దేవుని చిత్తాన్ని జరిగించేవారే తనకు తల్లియు అన్నదమ్ములనని ప్రభువు గుర్తించడం (3:31–35).

C. పరిచర్య యొక్క సవాలు (సంఘర్షణ కొనసాగడంతో, దెకపొలి, పొనేసియా, ఫిలిప్పుదైన కైసరయ ప్రాంతాలకు మాటి మాటికి వెళ్లడం).
   1. నావలో కూర్చుండి ఉపమానాలతో బోధించడం: విత్తువాని ఉపమానం, దీపం, ఎదుగుదల, ఆవపు గింజ (4:1–34).
   2. గలిలయ సముద్రాన్ని దాటి వెళ్లుతూ, (తుఫానును నిమ్మళింపజేయడం) దెకపొలి (4:35–41).
   3. గెరాసేనుల దయ్యాన్ని పారద్రోలడం (రెండువేల పందులు చచ్చిన కథ) (5:1–20).
   4. మరలా సముద్రాన్ని దాటి వచ్చి, యాయీరు కుమార్తెను బ్రదికించడం (మరియు యింకను కొన్ని అద్భుతములు చేయడం) (5:21–43).
   5. నజరేతుకు వెళ్లి – నిరాకరింపబడడం (యేసు వడ్రంగి అని పిలువబడ్డాడు) (6:1–6).
   6. పన్నిద్దరిని ఇశ్రాయేలీయుల మధ్యకు పంపడం (హేరోదు దృష్టిని ఆకర్షించడం – రాజు యోహానుకు ఏమి జరిగించాడో ఆలోచిస్తుంటే అపాయకరమైన కార్యం) (6:7–32).
   7. అరణ్య ప్రదేశానికి తన శిష్యులతో వెళ్లడం – జన సమూహం వెంటబడింది; అయిదు వేలమందిని పోషించడం (ప్రాముఖ్యమైన సంఘటన) (6:33–44).
   8. ప్రక్క నడకకు ప్రభువుకు సముద్రం పనికి వస్తుంది (6:45–52) – గెన్నేసరెతు ప్రాంతంలో ఉపదేశం, స్వస్థతలును జరిగాయి (6:53–56).
   9. కడుగని చేతులతో తినడం విమర్శకు లోనయింది – పారంపర్యంమీద చర్చ (7:1–23).
   10. తూరు సీదోనులకు తొలిగిపోవడం – అన్య స్త్రీ కుమార్తెను స్వస్థపరచు కథ (7:24–30).
   11. దెకపొలికి వెళ్లడం:
       a. సాదరణ ఉపదేశం, స్వస్థతలు (7:31–37).
       b. నాలుగు వేలమంది పురుషులకు ఆహారం పెట్టడం (8:1–9).
   12. గలిలయకు తిరిగి వచ్చుట (గలిలయ సముద్ర పశ్చిమ తీరాన దల్మతియలో) సూచకక్రియ కోరబడడం – “పరిసయ్యుల పులిపిండిని” గూర్చిన హెచ్చరిక (8:10–21).
   13. బేత్సయిదాకు వెళ్లడం – అంధుణ్ణి బాగుచేయడం (8:22–26).

14. ఫిలిప్పుకు చెందిన కైసరు ప్రాంతానికి వెళ్లడం – గొప్ప ఒప్పుకోలు (8:27 – 30). (ప్రభువైన యేసు పరిచర్యకు శిఖరాగ్రం).

**III.** సేవకుడు పరిచర్యలో మహా గొప్ప కార్యానికి కదలిపోవడం: సిలువపై మరణం (8:31–15:47).

A. ఆయన ముగింపు పరిచర్య (8:31–10:52).

1. తన మరణంకొరకు తన శిష్యులను సిద్ధపరచడం.
   a. తాను చనిపోతున్న సంగతిని తన శిష్యులకు చెప్పి, తమ సిలువలను తీసికొన వలసిందిగా ఆయన తన శిష్యులను ప్రోత్సహించుట (8:31–9:1). (9:1 చూడు).
   b. క్రీస్తు నిజమైన మహిమ రూపాంతరంలో కనుపరచడం; పునరుత్థానం ముందుగా చెప్పబడడం (9:2–13).
   c. తన శిష్యులు స్వస్థపరచలేని బాలుని ఆయన బాగుచేయడం (9:14–29).
   d. తన మరణాన్ని గూర్చి యింకను బోధించడం (9:30–32).
   e. శిష్యుల అపార్థం; ఎవడు గొప్పవాడని తగవులు పడడం – ఆయన ప్రక్కన కూర్చుండే ఆధిక్యతను కోరడం (9:33–50).
2. యెరూషలేముకు బయలుదేరడం:
   a. యూదయ మరియు యొర్దాను అవతల (పెరియా) (10:1).
      (1) వివాహం, విడాకుల మీద ప్రభువు మాటలు (10:2–12).
      (2) చిన్న పిల్లలను ఆశీర్వదించడం (10:13–16).
      (3) యౌవన, ధనిక అధికారి – సమస్తాన్ని వదలినందుకు బహుమానం (10:17–31).
   b. యెరూషలేము మార్గములో.
      (1) జరుగబోయేదాన్ని గూర్చి శిష్యులకు వివరించడం (10:32–34). వాటి అపార్థం ఎంత గొప్పగా అయిందంటే – వారిలో ఒకడు తన కుడివైపున, మరొకడు తన ఎడమవైపున ఉండాలనే కోర్కెను బయటపెట్టారు (10:35–45). (10:45 కీలక వచనం).
      (2) యెరికోగుండ వెళ్లడం; బర్తమయి అనే గుడ్డివాడు బాగుచేయబడడం (10:46–52).

B. కఠినమైన సమయం: తన పరిచర్యకు చివరి వారం (11:1–14:42).

1. ఆదివారం: విజయోత్సవపు ప్రవేశ దినం (11:1–11).
2. సోమవారం: అంజూరపు చెట్టును శపించడం, దేవాలయాన్ని శుద్ధీకరించడం (11:12–19).
3. మంగళవారం: తీరికలేని దినం.

a. అంజూరపు చెట్టు ఎండిపోవడం (11:20-26).
b. ప్రశ్నల దినం.
   (1) "ఏ అధికారంవలన?" అని ఆయనను ప్రశ్నించారు (11:27-33).
   (2) చెడ్డ గుత్తదారుల ఉపమానం - కలిగించిన బాధ (12:1-12).
   (3) కైసరునకు పన్నుపై ప్రశ్న (12:13-17).
   (4) పునరుత్థానాన్ని గూర్చిన ప్రశ్న (12:18-27).
   (5) మొదటి ఆజ్ఞను బట్టి ప్రశ్న, అతడు పరలోక రాజ్యానికి సమీపంగా ఉన్నాడు (12:28-34).
   (6) యేసు యొక్క శిష్యులు నోరు మూపించబడడం; ప్రభువు వద్ద నుండి ప్రశ్న (12:35-37).
c. శాస్త్రుల విషయమై జాగ్రత్తగా ఉండుడనే హెచ్చరిక (12:38-40).
d. విధవరాలి రెండు కాసులు (12:41-44).
e. దేవాలయాన్ని విడిచి వెళ్లడం, ప్రవక్తల సందేశం (13:1-37).

4. బుధవారం: ప్రభువుకు నెమ్మదియైన దినం.
   a. ఆయన శత్రువులకు విరామం లేని దినం (14:1, 2).
   b. బేతనియ వద్ద భోజనం, ప్రభువుకు అత్తరు పూయడం (14:3-9).
   c. యేసును చంపే కుట్రలో యూదా పాత్ర (14:10, 11).
5. గురువారం: సిద్ధపాటు దినం.
   a. పస్కాకొరకు సిద్ధపడు దినం (14:12-16).
   b. పస్కా భోజనం, ప్రభురాత్రి భోజనపు స్థాపన (14:17-26).
   c. అందరు తన్ను విడిచిపోవుదురనియు, పేతురు ఆయనను ఎరుగనననును అనియు ముందుగా చెప్పడం (14:27-31).
   d. గెత్సేమనే తోటలోనికి (14:32-42).

C. ఆయన సిలువ మరణం, సమాధి (శుక్రవారం) (14:43-15:47).
   1. యేసును అప్పగించడం, శిష్యులు పారిపోవడం (14:43-52).
   2. కయప యింట తీర్పు, పేతురు చలి కాచుకొనడం (14:53-65).
   3. పేతురు ప్రభువును ఎరుగననడం (14:66-72).
   4. సన్‌హెడ్రిన్‌చే స్థిరపరచబడి, పిలాతు ఎదుట నిలబెట్టబడడం; బరబ్బాను విడిచిపెట్టి - యేసును అవమానించడం (15:1-20).
   5. నా పాపములకొరకు యేసు మరణం (15:21-41).
   6. యేసు మృతదేహాన్ని సమాధి చేయడం (15:42-47).

**IV.** పునరుత్థానంచే సేవకుడు హెచ్చరింపబడడం (16:1–20).

- A. స్త్రీలు సమాధిని దర్శించడం, దేవదూత ప్రకటన (16:1–8).[1]
- B. కొన్ని పునరుత్థాన ప్రత్యక్షతలు.
    1. మగ్దలేనే మరియకు (16:9–11).
    2. ఇద్దరి శిష్యులకు (16:12, 13).
    3. పదకొండుమంది శిష్యులకు (16:14–18). (శిష్యులకు విశ్వాసపు అవసరత – సర్వ జనులకు సువార్త ప్రకటన ఆదేశం: 16:15, 16).
- C. యేసు ఆరోహణం, శిష్యుల తరువాత పని, ప్రభువు దాన్ని స్థిరపరచడం (16:19, 20).

---

సూచన

[1]8వ వచనం వెంట ఉన్న వచనముల అధికారం ప్రశ్నింపబడింది. అనేక ముఖ్యమైన ప్రాచీన ప్రతులలో అవి కన్పించడం లేదు. కన్సర్‌వేటివ్ రచయితలు ఆది గ్రంథ వాక్యంలో భాగంగా మార్కుచే అవి చేర్చబడ్డాయని లేక దైవప్రేరేపితుడైన మరొకనిచే ఫుట్‌నోటుగా అవి చేర్చబడ్డాయని – మెట్టుకు ఆ వచనాలు దీనికి చెందినవేనని నమ్ముతారు. (దీనికి ఉదాహరణగా, ద్వితీయోపదేశకాండం 34 చూడు. వేరొక రచయిత, యెహోషువ కావచ్చు, మోషే మరణాన్ని గూర్చిన సందేశం – మోషే వ్రాసిన సందేశానికి చేర్చాడు.)